



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
సెప్టెంబరు 30, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## స్థానిక పోరుకు సైరన్

### తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్

**తొలుత మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికలు**

**2 దశల్లో అక్టోబర్ 23, 27 తేదీల్లో నిర్వహణ**

**నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల కౌంటింగ్**

**మూడు దశల్లో జరగనున్న పంచాయతీ ఎన్నికలు**

**అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో 'పల్లె పోరు'**

**ఏ రోజుకు ఆ రోజే ని వెలువడనున్న పంచాయతీ ఎన్నికల ఫలితాలు**

**అక్టోబర్ 9న మొదలై నవంబర్ 11న ముగియనున్న స్థానిక ఎన్నికల ప్రక్రియ**

హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నగారా మోగింది. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణీకుముదిని సోమవారం విడుదల చేశారు. తొలుత మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సమరం మొత్తం ఐదు దశల్లో జరగనుంది. మండల, జిల్లా పరిషత్‌ల తొలి విడత ఎన్నికలు అక్టోబర్ 23న, రెండో విడత అదే నెల 27న జరగనున్నాయి. గ్రామ పంచాయతీల మొదటి దశ ఎన్నికలు అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో దశ ఎన్నికలు అదే నెల 8న జరగనున్నాయి. ఐమొత్తం మీద అక్టోబర్ 9న మొదటి దశ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీతో మొదలయ్యే స్థానిక ఎన్నికల ప్రక్రియ, నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫలితాల వెల్లడితో ముగియనుంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల ఓట్ల కౌంటింగ్ (రెండు దఫాలకు) నవంబర్ 11న నిర్వహిస్తారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు ఏ రోజుకు ఆ రోజు సాయంత్రమే చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు. షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో (హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లాలు మినహా) ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్

(మిగతా 2వ పేజీలో)

**సిద్ధిదాత్రి అమ్మవారు నవరాత్రుల చివరి రోజు ఆరాధించబడే రూపం. అమ్మవారు భక్తులకు అన్ని రకాల సిద్ధులు (అష్టసిద్ధులు, నవనిధులు) ప్రసాదించే తల్లిగా ప్రసిద్ధి చెందారు.**



**కథ**

సృష్టి ప్రారంభంలో విశ్వానికి రూపం ఇవ్వడానికి, బ్రహ్మ దేవుడు తపస్సు చేస్తున్నప్పుడు, అతనికి అవసరమైన శక్తి లిసిద్ధిదాత్రి అమ్మవారులి రూపంలో ప్రత్యక్షమైంది. ఆమె ఆశీర్వాదంతోనే బ్రహ్మడు సృష్టి కార్యాన్ని కొనసాగించాడు. పురాణాల ప్రకారం, శివుడు కూడా ఆమె కరుణతోనే అర్ధనారీశ్వర రూపాన్ని పొందాడు. అంటే, ఆమెలోనే సమస్త శక్తి, సమస్త సిద్ధులు నిక్షిప్తమై ఉన్నాయని భావిస్తారు.

**ప్రాముఖ్యత**

సిద్ధిదాత్రి అమ్మవారిని ఆరాధిస్తే:

- ఆధ్యాత్మికంగా అష్టసిద్ధులు, నవనిధులు లభిస్తాయి.
- భౌతికంగా సంపద, విజయాలు, శక్తి కలుగుతాయి.
- భక్తుడు తన జీవిత లక్ష్యాన్ని సాధించేందుకు బలాన్ని పొందుతాడు.

**ఆరాధన**

నవరాత్రుల తొమ్మిదవ రోజు భక్తులు సిద్ధిదాత్రి అమ్మవారిని పూజించి, భౌతిక, ఆధ్యాత్మిక విజయాలు సాధించమని ప్రార్థిస్తారు.

**మంత్రం**

**"ఓం దేవీ సిద్ధిదాత్ర్యై నమః"**

(ఈ మంత్రాన్ని 108 సార్లు జపించడం శ్రేయస్కరం.)



## మహిళల ఐక్యతకు ప్రతీక.. బతుకమ్మ పండుగ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ శుభాకాంక్షలు**

**పూలతో ఘనమైన బతుకమ్మలు, ఆటపాటలతో సంబరాలు**

**ప్రకృతి పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం**

పకృతిని.. పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు తెలంగాణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలోని అక్కాచెల్లెళ్లందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తీరొక్క పూలతో తయారు చేసిన ఘనమైన బతుకమ్మలతో ఆడ బిడ్డలందరూ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో)



## గాజా ఆక్రమణ ఉండదు

### శాంతిని నెలకొల్పుతాం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

**వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో భేటీ**

వాషింగ్టన్: గాజా సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. గాజాను ఇజ్రాయెల్ ఆక్రమించబోదని తేల్చిచెప్పారు. ఇజ్రాయెల్%-%హమాస్ మధ్య యుద్ధానికి త్వరగా తెరపడాలన్నదే తన ఉద్దేశమని వివరించారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు సోమవారం వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడారు. గాజాలో అస్థిరతకు చరమగీతం పాడేసి, శాంతిని నెలకొల్పే దిశగా నెతన్యాహుతో ఒప్పందానికి దరిదాపుల్లోకి వచ్చానని అన్నారు. ఈ ప్రణాళికకు అంగీకారం తెలియజేసినందుకు నెతన్యాహుకు ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. గాజాలో శాంతి సాధన విషయంలో ఇదొక చరిత్రాత్మక దినం అని వ్యాఖ్యానించారు.

## ఆల్మట్టిపై సుప్రీంలో పోరాటం

**రాష్ట్ర వాటాల విషయంలో రాజీపడం: మంత్రి ఉత్తమ్**

**స్థానిక ఎన్నికల తర్వాత నీటి వినియోగ సంఘాల ఏర్పాటు**




హైదరాబాద్: ఎగువ కృష్ణా నదిపై కర్ణాటకలో నిర్మించిన ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో బలంగా పోరాడాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర వాటాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ (జనరల్) అంజాద్ హుసేన్, సలహాదారులు ఆదిత్యనాథ్ దాస్‌తో మంత్రి సోమవారం జలసౌధలో సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మాణం కోసం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు సవరణ డీపీఆర్ రూపకల్పనను వేగిరం చేయాలన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీర్మానించిన వెంటనే ఎస్-ఎల్‌బీసీ సొరంగం నిర్మాణ పనులు పునరుద్ధరించాలని ఆదేశించారు. కల్వకుర్తి, దేవాదుల ప్యాకేజీ-6 పనుల సవరణ అంచనాలతోపాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, ఖమ్మంలోని నీటిపారుదల శాఖ

(మిగతా 2వ పేజీలో)



## గిన్నిస్ రికార్డులో 'మన బతుకమ్మ కార్నివాల్'

హైదరాబాద్: దసరా ఉత్సవాల్లో భాగంగా నగరంలో ని ర్వహించిన ఓ బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధిం చింది. సరూర్‌నగర్ స్టేడియంలో ఈరోజ(సెప్టెంబర్ 29) నిర్వ హించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్‌లో చోటు దక్కించు కుంది. 64 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన ఈ బతుకమ్మ చుట్టూలయ బద్ధంగా ఆడిన నృత్యం గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. 'బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బ తుకమ్మ ఉయ్యాలో.., ఒక్కేసి పువ్వేసి సందమామా.. చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుని ముద్దుల గు మ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడలోనా'అంటూ బతుకమ్మ పాటలతో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం మార్మోగింది.. బంతి, చేమ ంతి, గునుగు, గులాబీ, తంగేడు, గడ్డిపువ్వు వంటి తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మలు దర్శనమిచ్చాయి.. ఒకే వేదికపై సుమారు దివేల మంది మహిళలు బతుకమ్మ ఆడి పాడి కనువిందు చేశరు. మన బతుకమ్మ కార్నివాల్ పేరుతో ఈ వేడుక నిర్వహించారు. ఈ వేడుక అతిపెద్ద జానపద నృత్యంగా గిన్నిస్‌లో రికార్డుల్లోకి ఎక్కడం విశేషం. నవరాత్రి వేడుకల్లో భాగంగా తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సరూర్‌నగర్ వేదికగా ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డు ఈవెంట్‌కు భారీ ఏర్పాట్లు చేశారు. ఇండోర్ సహా అవుట్ డోర్ స్టేడియాల్లో 64 అడుగుల ఎత్తు బతుకమ్మను ఏర్పాటు చేశారు. గ్రేటర్ జిల్లాలు సహా సరిహద్దు జిల్లాల నుంచి 200 బస్సుల్లో మహిళలను ఆదివారం ఉదయమే స్టేడియానికి రప్పించి, ఆయా పాటలకు శిక్షణ ఇప్పించారు. వేడుకలో భాగంగా పాడే పాటలు, ప్రదర్శనలపై ముందే రిహార్సల్స్ చేశారు.



# స్థానిక పోరుకు సైరన్

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక ఎన్నికల ఒక్కో దశను 15 రోజుల్లోగా ముగించేలా చర్యలు చేపడుతున్నామని ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని చెప్పారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కార్యాలయంలో డీజీపీ జితేందర్, లా అండ్ ఆర్డర్ డీజీ మహేశ్ భగవత్,పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, పీఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్ఈసీ కార్యదర్శి మంద మకరందలతో కలిసి ఆమె స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 31 జిల్లాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీల ఖాళీల వివరాలతో కూడిన గెజిట్‌ను అధికారులు విడుదల చేశారని తెలిపారు. ఒక్కో దశకు ఆయా తేదీలను బట్టి ఎక్కడికక్కడ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్లు విడుదల చేస్తారని చెప్పారు. ఇవి జారీ అయిన రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. హైకోర్టు స్టే ఉత్తర్వులకారణంగా..14 ఎంపీటీసీ, 27 గ్రామపంచాయతీలు, 246 వార్డులకు ఎన్నికలు జరవడం లేదన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలు, 25 గ్రామపంచాయతీలు, 230 వార్డులకు, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని కుర్మపల్లి, రామచంద్రాపూర్ పంచాయతీలు, వీటిలోని 16 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం లేదని కమిషనర్ తెలియజేశారు.

# మహిళల ఐక్యతకు ప్రతీక.. బతుకమ్మ పండుగ

(మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షించారు. ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని అన్నారు. పండుగ ప్రజల సాంస్కృతిక వైభవం, మహిళల ఐక్యతను చాటి చెప్పడంతో పాటు, అనేక సామాజిక అంశాలతో నిండి ఉందన్నారు. ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు రాష్ట్రమంతటా అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. బతుకమ్మ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి, సరూర్ నగర్ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో ప్రభుత్వం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుందని సీఎం అన్నారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని .. చెరువులు, కుంటలను పదిలంగా కాపాడి భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందిస్తుందని.. అందుకే బతుకమ్మ చెరువును పునరుద్ధరించిందని గుర్తు చేశారు.

# 'బాకీ కార్డు'తో కాంగ్రెస్‌ను ఓడిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

హామీలను ఎండగట్టేందుకే 'బాకీ కార్డు'ఉద్యమం ప్రారంభించామని తెలిపారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీకి భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉన్న సమస్యలతోనే ఆగమవుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతామని ఊదరగొడుతున్నారని ఎద్దేవా చేశారు. చెత్త, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలతో నగరం అల్లాడుతోందని, రోడ్ల నిర్వహణ కూడా సరిగా లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మితమైతే, కాంగ్రెస్ ఒక్క ఇటుకా పేర్చలేదన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు కాంగ్రెస్ అసమర్థ పాలనపై ఆగ్రహంతో ఉన్నారని, రైతులు ఎరువుల కోసం వచ్చి నానా ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సునీత బంపర్ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతమవుతుందని అన్నారు. కేసీఆర్ 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణ సాధించి, 10 ఏళ్ల పాలనలో దేశంలో అగ్రస్థానంలో నిలిపారని కేటీఆర్ పేర్కొన్నారు. పూలను పూజించి, ప్రకృతిని ఆరాధించి, గౌరమ్మను భక్తితో కొలిచే సబ్బండ వర్గాల సంబురం బతుకమ్మ పండుగ.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని తెలిపారు.

# గాజా ఆక్రమణ ఉండదు



మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతికి అడుగు ముందుకు పడినట్లేనని ఉద్ఘాటించారు. తాను ప్రతిపాదించిన శాంతి ఒప్పందాన్ని హమాస్‌తోపాటు ఇతర భాగస్వామ్యపక్షాలు సైతం ఆమోదిస్తాయని ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేశారు.ఒకవేళ ఆమోదం లభిస్తే గాజాలో తక్షణమే యుద్ధానికి తెరపడుతుందని తేల్చిచెప్పారు. నెతన్యాహు మాట్లాడుతూ... గాజా విషయంలో దీర్ఘకాల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నట్లు స్పష్టంచేశారు. అదే సమయంలో ప్రాంతీయ భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రాచ్యంలో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించే విషయంలో నెతన్యాహుతో చర్చలు ఒక భాగమేనని ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఖతార్ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్%-%థానీకి ఫోన్ చేసి క్షమాపణ కోరారు. ఇటీవల ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. ఈ ఉదంతం ముస్లిం దేశాల్లో అలజడి సృష్టించింది. ఇజ్రాయెల్ తీరును ప్రపంచ దేశాలు ఖండించాయి. ఈ నేపథ్యంలో వైట్‌హౌస్‌లో డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన నెతన్యాహు అక్కడి నుంచే ఖతార్ ప్రధానికి ఫోన్‌చేశారు. దోహాపై దాడుల పట్ల విచారం వ్యక్తంచేశారు. క్షమాపణ కోరారు. భవిష్యత్తులో మరోసారి ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# కరూర్ తొక్కిసలాటలో 41కి చేరిన మరణాలు



చెన్నై: తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య 41కి చేరింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో సుగుణ అనే మహిళ సోమవారం మృతి చెందింది. చికిత్స పొందుతున్న వారిలో మరొకరి పరిస్థితి విషమంగా ఉండగా, మిగిలిన వారు కోలుకుంటున్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ సోమవారం పరామర్శించారు. ఘటనపై విచారణ అధికారిగా ఉన్న డీఎస్పీ సెల్వరాజ్‌ను తప్పించి ఆయన స్థానంలో ఏడీఎస్పీ ప్రేమానంద్‌ను తమిళనాడు ప్రభుత్వం నియమించింది. సోమవారం ఎఫ్ఐఆర్‌లో విజయ్ ఆలస్యంగా రావడం, పోలీసులు విధించిన నిబంధనల్ని తుంగలో తొక్కడం, సభకు వచ్చిన జనం నీళ్లు, ఆహారం లేకపోవడం వల్ల నీరసించిపోతున్నారని, రద్దీ మరింత పెరిగితే ఊపిరి ఆడకపోవచ్చని తాము పదేపదే హెచ్చరించినా నిర్వాహకులు ఖాతరు చేయకపోవడంతోనే ఇంత పెద్ద ఘోరం జరిగినట్టు పేర్కొనడం గమనార్హం. ఇదిలావుండగా.. కరూర్ ఘటన గురించి సీఎం స్టాలిన్ వీడియో విడుదల చేస్తూ, జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ముమ్మందు ఇలాంటి ఘటనలు జరగకుండా రాజకీయ పార్టీలు, సంస్థలు, సంఘాల సమావేశాలకు కొత్త మార్గదర్శకాలను రూపకల్పన చేసి ప్రజల ప్రాణ రక్షణ దిశగా నిబంధనలు కఠినం చేస్తామని స్టాలిన్ పేర్కొన్నారు.

**హైకోర్టును ఆశ్రయించిన నటుడు విజయ్**

తొక్కిసలాట ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ మద్రాసు హైకోర్టు మధురై ధర్మాసనాన్ని సోమవారం ఆశ్రయించారు. ఆయన తరపున టీవీకే ఉప ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున తరపున న్యాయవాదులు సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేశారని, రాళ్లు రువ్వారని, పోలీసులు లాఠీచార్జి చేశారని పేర్కొంటూ స్థానిక డీఎంకే ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీపై సైతం అనుమానాలు వ్యక్తం చేస్తూ పలు అంశాలను పిటిషన్‌లో ప్రస్తావించారు. దకేసును సీబీఐ విచారణకు అప్పగించాలని కోరారు. బాధితులను పరాగమర్శించడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని, గట్టి భద్రతకు ఆదేశించాలని కోరారు. అత్యవసరంగా విచారించాలని కోరినా.. అక్టోబరు 3వ తేదీన విచారించేందుకు ధర్మాసనం నిర్ణయించింది. తాజా ఘటన నేపథ్యంలో విజయ్ పార్టీ గుర్తింపు రద్దుకు ఆదేశించాలని కోరుతూ మధురైకు చెందిన న్యాయవాది సెల్వకుమార్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఇదిలావుండగా.. చెన్నై శివారులోని పనయూరు నివాసంలో ఉండే విజయ్ సోమవారం హఠాత్తుగా నగరం నడ్డిబొడ్డున ఉన్న పట్టినంబాక్కం నివాసానికి మకాం మార్చారు. కరూర్ ఘటనపై విజయ్‌తో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఫోన్‌లో మాట్లాడారు. కాగా.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు అత్యంత సన్నిహితుడైన ఆడిటర్ గురుమూర్తిని టీవీకే సంయుక్త కార్యదర్శి నిర్మల్‌కుమార్ నేతృత్వంలోని బృందం చెన్నైలో కలిసినట్టు సమాచారం. బీజేపీ ఎంపీ హేమమాలిని నేతృత్వంలో కరూర్ ఘటనపై విచారణకు బీజేపీ అధిష్టానం కమిటీని నియమించినట్టు తెలిసింది.

**ఉరేసుకున్న టీవీకే పార్టీ నేత**

కరూర్‌లో తమ పార్టీ నేత ప్రచారం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన విల్లుపురం జిల్లా వీరపట్టుకు చెందిన టీవీకే పార్టీ నాయకుడు అయ్యప్ప (26) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడు రాసిపెట్టిన లేఖ ఆధారంగా పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# నూతన సుపరిపాలన



(మొదటి పేజీ తరువాయి)

స్పష్టంచేశారు. సుపరిపాలనలో నూతన మోడల్‌కు శ్రీకారం చుట్టామని స్పష్టంచేశారు. ప్రధాని మోదీ సోమవారం ఢిల్లీ బీజేపీ శాఖ నూతన ప్రధాన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రజలకు చేరేలా చూడాలని బీజేపీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోని హిమాచల్ ప్రదేశ్‌లో ధరలు తగ్గించడం లేదని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రూ.2 లక్షల దాకా ఆదాయంపై పన్ను ఉండేదని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.12 లక్షల దాకా ఆదాయంపై పన్ను తొలగించామని, జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చామని, దినివల్ల దేశ ప్రజలకు ప్రతిఏటా రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతాయని పునరుద్ఘాటించారు.

**కుంభకోణాల రహిత భారత్**

ఎన్డీయే ప్రభుత్వం దేశానికి నూతన 'సుశాసన్ మోడల్'ను ఇచ్చిందని ప్రధాని మోదీ వివరించారు. అభివృద్ధితోపాటు దేశ రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. కుంభకోణాల నుంచి దేశానికి విముక్తి కల్పించామని, అవినీతిపై నిర్ణయాత్మక యుద్ధం చేసేలా ఆత్మవిశ్వాసం పెంచామని వెల్లడించారు. స్వదేశీ ఉత్పత్తుల ప్రాధాన్యతను మరోసారి ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్వదేశీ ఉత్పత్తులను విక్రయించేలా, కొనుగోలు చేసి ఉపయోగించుకొనేలా వ్యాపారులను, ప్రజలను ప్రోత్సహించాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీకి అధికారం ముఖ్యం కాదని, ప్రజాసేవే పరమావధి అని ప్రధానమంత్రి మోదీ వ్యాఖ్యానించారు. బీజేపీ కార్యాలయాలు తమకు దేవాలయాలతో సమానమని చెప్పారు. ఇక్కడికి వచ్చే ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. ప్రజలను, వారి ఆకాంక్షలను అనుసంధానించే వేదికలుగా బీజేపీ ఆఫీసులు పనిచేస్తాయని పేర్కొన్నారు. ఢిల్లీలోని డీడీయూ మార్గ్‌లో ఐదు అంతస్తుల భవనంలో బీజేపీ నగర నూతన కార్యాలయం ఏర్పాటైంది. దక్షిణ భారత శైలిలో ఆధునిక వసతులతో నిర్మించారు. ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ఆఫీసు పండిట్ పంత్ మార్గ్‌లో ఉంది. దీపావళి నాటికి కొత్త భవనంలోకి మారనుంది. 825 చదరపు మీటర్ల స్థలంలో పర్యావరణ హితంగా ఈ బిల్డింగ్ నిర్మించారు. ఇందులో 200 మంది కూర్చోవడానికి వీలైన ఆడిటోరియంతోపాటు గ్రంథాలయం కూడా ఉంది. శాశ్వత భవనం లేకపోవడంతో ఢిల్లీ బీజేపీ విభాగం చాలా భవనాల్లోకి మారాల్సి వచ్చింది. అనేక ప్రయత్నాల తర్వాత శాశ్వత భవనం సమకూరడం పట్ల ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంతోషం వ్యక్తంచేశారు.

# ఆల్మట్టిపై సుప్రీంలో పోరాటం




భూములకు సంబంధించిన ఫైళ్లను మంత్రివర్గ సమావేశం ముందు పెట్టేందుకు సిద్ధం చేయాలని చెప్పారు. 'కేటీఆర్ ఆల్మట్టి ప్రాజెక్టుపై పిచ్చిగా మాట్లాడుతున్నారు. రాజకీయ లబ్ధి కోసం అడ్డగోలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపొద్దని సుప్రీంకోర్టు స్టే అమల్లో ఉంది' అని ఉత్తమ్ అన్నారు. సుప్రీంకోర్టులో వాదనల కోసం సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించామని చెప్పారు.

**త్వరలో నీటి వినియోగ సంఘాలు**

క్రమపద్ధతిలో చెరువులు, కాల్వల నిర్వహణ కోసం స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా నీటి వినియోగ సంఘాలను ఏర్పాటు చేయనున్నామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. తొలుత చెరువుల నిర్వహణకు వీటిని ఏర్పాటు చేసి క్రమంగా భారీ ప్రాజెక్టులకు విస్తరింపజేస్తామన్నారు. ప్రతి సంఘానికి సహాయకుడిగా లస్కర్‌తోపాటు కన్వీనర్‌గా నీటిపారుదల శాఖ అధికారిని నియమిస్తామన్నారు. జవాబుదారీతనంతో ముందస్తు చర్యలు తీసుకునే యంత్రాంగం ఉండి ఉంటే చాలా చెరువులకు గండ్లతో పాటు ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యాలను నివారించగలిగేవారమని ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో గుర్తించామన్నారు. నీటి వినియోగ సంఘాలతో ఈ కొరతను తీర్చడంతో పాటు సాగునీటి వనరుల నిర్వహణ బాధ్యతల్లో స్థానికులకు చోటు కల్పించనున్నాయన్నారు. రైతులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడానికి తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి, సభ్యులను సంప్రదించి సంఘాలను నియమించాలనే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయన్నారు. చెరువుల మరమ్మతులకు నోచుకోకపోవడంతో వర్షాకాలంలో వాటికి గండ్లుపడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని రైతు కమిషన్ చెప్పిందన్నారు. ఇందుకోసం నీటి వినియోగ సంఘాలను ఏర్పాటు చేసి లస్కర్లతోపాటు ఇతర వనరులను కల్పించాలని విజ్ఞప్తి చేసిందన్నారు. చెరువులు, కాల్వలను పటిష్ఠంగా ఉంచడంలో రైతులకు నీటి వినియోగ సంఘాలు భరోసా కల్పిస్తాయని ఉత్తమ్ అన్నారు. కొత్త విధానంతో క్షేత్రస్థాయిలో బాధ్యతల పునరుద్ధరణతోపాటు గండ్లుపడకముందే నివారణ చర్యలు సాధ్యమవుతాయన్నారు. సాగునీటి వనరులకు తొలి రక్షణ కవచంగా సంఘాలు వ్యవహరిస్తూ అత్యవసర మరమ్మతుల అవసరం లేకుండా చర్యలు తీసుకుని పంటలను కాపాడతాయన్నారు.

# హైదరాబాదీలకు గుడ్‌న్యూస్.. 'రూ.5కే బ్రేక్ ఫాస్ట్'



హైదరాబాద్: నగరంలోని పేదలు, కూలీలు, ఆటోడ్రైవర్లు, విద్యార్థులు వంటి వర్గాల భోజన భద్రతను మరింత బలోపేతం చేస్తూ ఇవాళ (సెప్టెంబర్ 29, సోమవారం) క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. మోతీనగర్, ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. భోజనం కేవలం రూ.5కే అందించే ఈ ప్రత్యేక పథకం ఇప్పటికే వేలాది మందికి ఆపన్నహస్తంగా నిలుస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 150 క్యాంటీన్లు నడుస్తుండగా, రోజుకు సగటున 30 వేల మంది లబ్ధి పొందుతున్నారు. ఇప్పటి వరకు 12.3 కోట్ల భోజనాలు పంపిణీ చేయగా, రూ.254 కోట్లకుపైగా వెచ్చించారు. ఈ కొత్త క్యాంటీన్లలో ఆధునిక ఫుడ్ కంటైనర్లు, కూర్చునే సదుపాయం, తాగునీటి ఆర్వో ప్లాంట్, చేతులు శుభ్రం చేసుకునే వసతి, డ్రైనేజ్ , ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు కల్పించబడ్డాయి. లబ్ధిదారులకు రుచి, శుచితో కూడిన భోజనం అందించడం వీటి ప్రధాన లక్ష్యం. ప్రతిరోజు బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించే ప్రణాళికలు త్వరలో అమలులోకి రానున్నాయి. ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభోత్సవం ఆకలిలేని హైదరాబాద్ దిశగా మరొక అడుగుగా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# ప్రకృతితో మానవ అనుబంధాన్ని గుర్తుచేసే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ: గోదావరి అంజిరెడ్డి



మహిళా మోర్చ నాయకురాళ్లు రాధ మూర్తి, పద్మ, రేణుక, గాయత్రి, మహేశ్వరి, కాంచన కృష్ణ, వినీత సింగ్, స్నిగ్ధ తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని గుర్తుచేసే వినూత్నమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైన అంశాలన్నింటినీ పాట రూపంలో ఆలపించే అద్భుత ఘట్టం బతుకమ్మ సొంతమని అన్నారు. ఈ పండుగ ఎలా మొదలైందో చెప్పడానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ అస్తిత్వం అనడంలో మాత్రం అతిశయోక్తి లేదని అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

# జ్ఞానానికి ఆరాధ్య రూపం - సరస్వతి అలంకారంలో అమ్మవారి దర్శనం

**- పూజలో పాల్గొన్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**





కల్వకుర్తి సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:- నవరాత్రుల పర్వదినాలు ప్రారంభమైన ప్రారంభమైన నాటి నుండి కల్వకుర్తి కన్యకా పరమేశ్వరి ఆలయం అమ్మవారు అపురూపమైన అందాలతో భక్తులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నవరాత్రి వెలుగుల తీరంతో, పుష్పాలంకారాలతో, శబ్దాల సమరసంతో ఆలయ ప్రాంగణం పరవశంగా మారింది.ప్రతి రోజూ అమ్మవారు వివిధ రూపాలుగా అలంకరింపబడి భక్తులకు దర్శనమిస్తుంది. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, పూజలో పాల్గొని తీర్థప్రసాదాల స్వీకరించారు. అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని వంటి అవతారాలలో కనబడుతూ, భక్తుల హృదయాల్లో భక్తిరసాన్ని నింపుతున్నారు. ఆలయం ముందు నిలిచినవారికి గోపురం నుండి పడే విద్యుత్ దీపాల వెలుగు కంటికి రెప్పలాగా అనిపిస్తోంది.రాత్రి సమయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు ఒక ప్రకాశ వంతమైన దేవాలయ నగరంగా మార్చేశాయి. గజదండాలు, తోరణాలు, రంగవల్లులు, పూలతో చేసిన ముగ్గులు ఆలయాన్ని మరింత శోభాయమానంగా చూపిస్తున్నాయి.భక్తుల రద్దీతో ఉత్సాహ వాతావరణంఅమ్మవారి దర్శనానికి దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. దర్శనాల అనంతరం ప్రసాదం, పవిత్ర పూజల కోసం భక్తులు క్యూలైన్లలో నిల్చుంటున్నారు. సాయంత్రం వేళలల్లో దీపారాధన సమయంలో ఆలయ ప్రాంగణం శబ్ద సంగీతాలతో మార్మోగుతుంది. సేవల నిష్ట ఆలయ నిర్వహణ మండలి నవరాత్రుల సందర్భంగా భద్రత, తాగునీరు, ప్రసాద వితరణ, సదుపాయాలు వంటి అవసరాలను సజావుగా అందిస్తోంది.సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ నవరాత్రులు, ఆధ్యాత్మికత, శ్రద్ధ, సేవా చైతన్యంతో కన్యకా పరమేశ్వరి దేవాలయం ఒక దేవతామయ ప్రపంచంగా మార్చాయి. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎద్మ సత్యం, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ గౌడ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఎముక జంగయ్య, సూర్యలత కాటన్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ గోవర్ధన్, గోపాల్, కార్యకర్తలు దళితురులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్వాపురం గ్రామ శ్రీ దుర్గామాత ప్రతిష్ట మండపాని కి ఉత్తమ అవార్డు

### జై దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులకు అవార్డు అందించిన సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్, ఎన్ ఎస్ ఎస్ ఎఫ్ మీడియా ప్రతి సంవత్సరం పలు జిల్లాలలో శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల్లో ఉత్తమ ప్రతిష్ట మండపం అవార్డులను అందిస్తుంది. ఈ సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలో బస్వాపురం గ్రామంలో జై దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గా దేవి ప్రతిష్ట ఉత్తమ మండపం అవార్డ్ ను అందుకున్నారు, జై దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులల కు అవార్డును అందించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, అవార్డు ప్రధానం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు, అవార్డును అందించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ కు జై దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులును ఘనంగా సన్మానించారు మా దుర్గా దేవి ప్రతిష్ట మండపంకు అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు

# దేవాలయాలు ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలు

### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కాట్రావత్ హంసి రాంలాల్,ఆలయ కమిటీ సభ్యులు కాట్రవత్ అమర్ సింగ్,రవీంద్ర పుజారి,యూత్ ప్రెసిడెంట్ పవన్,నరసింహ,దేవ్,రాములు,రాజ్ కుమార్, హరి, రాజు,మంగు,మోహన్ లతో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

కల్వకుర్తి సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలంలో కాట్రామ్ తండాలోశ్రీ తుల్జా భవానీమాతవిగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డివిగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం అనంతరంఅమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూదేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని,ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించుకొని భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని తెలియజేస్తూ, దేవాలయాల అభివృద్ధికి ఎప్పుడు తన తోడ్పాటు ఉంటుందని,తుల్జా భవానీ మాత దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారంగామొదటగా ఆలయానికి కలరింగ్ పనులు రూ.4,00,000 (నాలుగు లక్షలతో) పూర్తి చేసి,సోమవారం విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా రూ.1,00,000 (ఒక లక్ష ) చెక్ రూపకంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశామని పేర్కొంటూ,అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ

## గడ్డపార సత్యనారాయణ సగర 5 వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన

# రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గ్రేటర్ సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : శ్రీ యాదాద్రి భగీరథ సగర అన్నదాన సత్రం మాజీ ప్రధాన కార్యదర్శి, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ గడ్డపార సత్యనారాయణ సగర 5 వ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ఆధ్వర్యంలో సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, సత్యనారాయణ సగర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు గంటి కృష్ణ సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారామ్ సగర, అంజయ్య నగర్ సగర సంఘం గౌరవ సలహాదారులు గౌని మన్యంకొండ సగర, మోడల నరసింహ సగర, మోడల పెద్ద ఆంజనేయులు సగర, సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర, కోశాధికారి రవికుమార్ సగర, ఉపాధ్యక్షులు దిండి తిరుపతయ్య సగర, టీఎన్జీవో సంఘం అధ్యక్షులు బాలరాజు సగర, అంజయ్యనగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు చిలుక రాధ సగర, ప్రధాన కార్యదర్శి రాజ్యలక్ష్మి సగర, పెద్దసంఖ్యలో సగర బంధువులు హాజరయ్యారు.





## మేరా దేశ్ పహలే ప్రదర్శన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు, బీజేపీ రాష్ట్ర నాయకత్వం....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని సేవా పక్షం లో భాగంగా సెప్టెంబర్ 30వ తేదీ ఈ రోజు సాయంత్రం 5 గంటలకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, కొండాపూర్ లో జరగబోయే “మేరా దేశ్ పహలే %-% ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోడీ” ప్రత్యేక ప్రదర్శన ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ జీ, ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ,రంగారెడ్డి జిల్లా సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్,రంగారెడ్డి జిల్లా బీజేపీ పదాధికారులు, సీనియర్ నాయకులు తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు తెలియని స్ఫూర్తిదాయకమైన విశేషాలు ఈ ప్రదర్శనలో ప్రతిఫలిస్తాయి. అందువల్ల పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మోదీజీ జీవనయాత్రను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.



## శిల్పారామం లో సారీస్ ఆఫ్ ఇండియా మేళా...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు వీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు. సోమవారం సంకృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన వైష్ణవి నాట్యశాల గురువు శ్రీ మిథున్ శ్యామ్ మరియు శ్రీ దీపక్ గారి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో గజవదాన బేడువే,అఖిలాండేశ్వరి, రంజని మాల,అమ్మ ఆనంద దాయిని, అయిగిరినందిని, అష్టలక్ష్మి మొదలైన అంశాలను అనన్య, లక్షిత, నమ్రత, ప్రిష్ణ, పర్ణిక, పూర్వీక, శాన్వి, స్పతిక, శ్రీజ, తపస్య, సహన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. రేపటినుండి సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారు శ్పాన్సర్ చేసిన తెలంగాణ, మహారాష్ట్ర, జమ్మూ, పంజాబ్, చత్తీస్గర్హ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల జానపద నృత్యాలు ఏర్పాటుచేయడం జరిగాయి.



## సరస్వతి దేవి అలంకరణ లో దర్శనమిచ్చిన దుర్గా దేవి ఘనంగా కుంకుమ పూజలు, అక్షరాబ్యాసం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా, సోమవారం రోజున అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భవాని సేన, దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. అనంతరం మాతలచే సామూహిక కుంకుమ పూజలు, పిల్లలకు అక్షర అబ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా భక్తులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## దుర్గాదేవిని దర్శించుకున్న బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట్ గ్రామంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణిప్రవీణ్ దుర్గా దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు సురేష్, ముత్యాల శ్యాంసుందర్, సమంతుల రాజారెడ్డి, కాశెట్టి తిరుపతి, బద్దెల గంగారాజం మరియు దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొమ్మలరామారం గ్రామ శ్రీ దుర్గామాత ప్రతిష్ట మండపాని కి ఉత్తమ అవార్డు

### అవార్డును అందించిన సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్, ఎన్ ఎస్ ఎస్ ఎఫ్ మీడియా ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలో బొమ్మలరామారం గ్రామంలో నెలకొల్పిన శ్రీ దుర్గా దేవి ప్రతిష్ట ఉత్తమ మండపం అవార్డ్ ను ఎంపిక చేసి ఉత్సవ కమిటీ సభ్యులకు అవార్డును అందించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మా గ్రామంలో నెలకొల్పిన శ్రీ దుర్గా దేవి ప్రతిష్ట మండపానికి అవార్డును అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గారికి ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## నేతాజీ యూత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో 36వ శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా అర్చకులు అంగడి భువనేశ్వర్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళల చేత ఓం శ్రీమాత్రే నమః ఓం దుం దుర్గాయై నమః, ఓం శాంతాయై నమః, ఇలా 108 మంత్రాలు అలపించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు ఒకరికొకరు కలిసి పసుపు బొట్లు పెట్టుకున్నారు. వాయనం ఇచ్చి పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో మహిళామూర్తులు సుమారుగా 90 మంది సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. మహిళామూర్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ యూత్ సభ్యులు, భవాని దీక్షపరులు, మహిళా మూర్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో ప్రజలందరికీ న్యాయం సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే బత్తుల

మిర్యాలగూడ , సెప్టెంబర్ 29 :-( వార్త మిర్రర్) ప్రజా పాలనలో ప్రజలందరికీ సత్వరం బడుగు బలహిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుబ్బారెడ్డిగూడెం గ్రామస్థులు మంద సంగీతరావుకు మంజూరైన రూ.28,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి గూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, మంద సైదులు, తిప్పన రవీందర్ రెడ్డి, బంగాళా కృష్ణారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, మంద రమేష్, మచ్చ నాగరాజు ఉన్నారు.



## అగ్ని ప్రమాదంలో దగ్ధమైన నిరుపేద ఇంటిని కట్టించి గృహప్రవేశం చేయించిన చందు నాయక్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం సామగాని తండా వాస్తవ్యులు నిరుపేద కుటుంబానికి చెందిన కేతావత్ రాములు, కమిలి ఇల్లు గత కొన్ని నెలల క్రితం అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయి కట్టుబట్టతో రోడ్డున పడిన వృద్ధ దంపతులకు అండగా కాంగ్రెస్ నాయకులు దీరావత్ చందునాయక్ సొంత ఖర్చుతో వారికి ఇల్లు నిర్మించాడు. సోమవారం రిబ్బన్ కట్ చేసి వృద్ధ దంపతులను కొత్త ఇంట్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ నేటి యువకులు అంతా చందునాయక్ లాంటి యువకుడిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి ఆదర్శ యువనాయకులు ఉన్నందుకు గర్వపడుతున్నాన న్నారు.చందునాయక్ గతంలో తన సొంత ఖర్చులతో రైతుల కోసం రోడ్డు వేయించాడు, బోర్ వేయించాడు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సామ్యగానితండా ప్రజలకు అండగా నిలబడుతున్నాడు అంటూ అభినందించారు.కార్యక్రమంలో గ్రామస్థులు కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ ఎస్కె జిందా, మాజీ సర్పంచ్ గుండు నరేందర్ గౌడ్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వెంకటేశ్వర నగర్ బస్తి ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవ కార్యక్రమం

### వ్యక్తి నిర్మాణమే సమాజ నిర్మాణానికి పునాది

### విభాగ కార్యవాహ మంత్రి ప్రగడ శ్రీధర్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విజయదశమి (ఆర్.ఎస్.ఎస్) స్థాపించి శతాబ్దం (100 సంవత్సరాలు) పూర్తి కావడం. ఈ శుభసందర్భంగా వెంకటేశ్వర నగర్ గోడకొండ్ల బస్తి పరిధిలో ఘనంగా విజయదశమి ఉత్సవం నిర్వహించబడింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ప్రగడ శ్రీధర్ జి విభాగ కార్యవాహ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణమే సమాజ నిర్మాణానికి పునాది అని పేర్కొన్నారు.ప్రతి వ్యక్తి నైతికత, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగితేనే సమాజం శ్రేయోభిలాషిగా మారుతుందని వివరించారు.నేటి కాలంలో ఐదవ తరం యుద్ధంపట్ల ప్రతి భారతీయుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ యుద్ధం ఆయుధాలతో కాకుండా, ఆలోచనలతో, సాంకేతికతతో, విలువలను దెబ్బతీయడమే లక్ష్యంగా కొనసాగుతుందని చెప్పారు.సమాజంలోని ప్రతి ఒక్కరు ఈ సవాళ్లను గుర్తించి, ఐక్యతతో జాతి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వేములపల్లి హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావం



మిర్యాలగూడ , సెప్టెంబర్ 29:-( వార్త మిర్రర్) వేములపల్లి గ్రామ ముస్లిం సామాజిక వర్గం పేద బడుగు బలహీనవర్గాలకు సేవలందించాలని హెల్పింగ్ హ్యాండ్స వేములపల్లి అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలకు సొసైటీని ఏర్పాటు చేసుకొని సంస్థ ద్వారా నిరుపేదలకు వైద్య ఖర్చులు, విద్యా సేవలు అందించడం, ఆడపిల్లల పెళ్లిలకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తండ్రిదండ్రులకు, సహాయ సహకారాలు అందించడం నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పైచదువుల కొరకు సరైన గైడ్లెన్స్ కల్పించి వారి భవిష్యత్తుకు అవసరమైన సలహాలు సూచనలు అందించి, వారి అభ్యున్నతికి పాటుపడాలనే ముఖ్య ఉద్దేశంతో సొసైటీని ఏర్పాటు చేశారు.కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక కార్యవర్గం ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగామౌలానా అన్వరుల్ హాఖ్, మౌలానా మన్నాన్ అలీ,ఎండి.కరీముల్లాఖాన్, కమిటి సలహా దారులుగాఎండి.యూసుఫ్ జలాల్ ఖాన్ సాబ్ డాక్టర్ ఎండీ.మునీర్ అహ్మద్ షరీఫ్,ఎండీ.యూసుఫ్ ఖాన్అధ్యక్షులు ఎండీ.అమీర్ షరీఫ్ ఉపాధ్యక్షకులుగాఎండీ.అబ్దుల్ రహీం ఎండీ.బాఖర్ అలీ,సెక్రటరీగా డాక్టర్.ఎస్కె. జావిద్ జాయింట్ సెక్రటరీగా ఎంఎ. రషీద్ ఎస్కె.లతీఫ్ పాషా,ఎండీ.ఇక్రాముల్ హాక్ ట్రెజరర్ గాఎంఎ అబ్దుల్ రెహమాన్ విచారణ కమిటీ ఎండి.నుస్రత్ అలీ, ఎండి.ముబీన్ ఖాన్, ఎండీ.నవీన్, ఎండి.అహమ్మద్ సాబ్, కార్యవర్గ సభ్యులుగాఎండి.సోహెల్ ఎండి.సలీం ఎండీ.ఇమామ్ షరీఫ్ ఆఫీస్ సెక్రటరీ ఎండీ.జహరుద్దీన్ గా ఎన్నుకున్నారు.

## యాదాద్రి జిల్లా శ్రీదుర్గాదేవి ప్రతిష్ట ఉత్తమ మండపం అవార్డ్స్ కు ఎన్నికైన వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గా దేవి ప్రతిష్ట మండపం

### హర్షం వ్యక్తం చేస్తున్న వివేకానంద యువకేంద్ర సభ్యులు

### రాపర్తి సురేష్ గౌడ్ చేతుల మీదుగా అందజేయనున్న అవార్డు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్, ఎన్ఎస్ఎస్ ఎఫ్ మీడియా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పలు జిల్లాలలో శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో శ్రీ దుర్గా దేవి ఉత్తమ మండపం అవార్డ్స్ లు ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గా దేవి ప్రతిష్ట మండపం అవార్డు ఎంపికైనారు ఎన్ఎస్ఎస్ మీడియా ప్రతినిధి గణేష్ సాగర్ ఆధ్వర్యంలో వివేకానంద యువకేంద్ర నెలకొల్పిన శ్రీ దుర్గామాత ఉత్తమ ప్రతిష్ట మండపం అవార్డ్స్ ను స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ చేతుల మీదుగా రేపు మంగళవారం సాయంత్రం 6: 30 నిమిషాలకు శ్రీ శ్రీ దుర్గాదేవి మండపాల వద్దకు ఉత్సవ కమిటీ సభ్యులకు ఉత్తమ ప్రతిష్ట అవార్డులను అందజేయడం జరుగుతుందని. ఎన్ఎస్ఎస్ మీడియా యాదాద్రి జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తెలిపారు. జిల్లా స్థాయిలో అవార్డు రావడం ఆనందంగా ఉందని తెలిపారు, అవార్డు రావడానికి చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ కు ఎన్ఎస్ఎస్ మీడియా ఎన్నిక కమిటీ సభ్యులు గొల్లూర్ గణేష్ సాగర్ కి ధన్యవాదాలు తెలిపారు వివేకానంద యువకేంద్ర సభ్యులు, శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ సభ్యులు

## భారత రాయబారి కార్యాలయం అధికారులతో ఆన్లైన్ సమావేశం




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29 ప్రవాస భారతీయులు ఎదుర్కొంటున్న సమస్యలపై భారత రాయబార కార్యాలయం అధికారులతో సౌదీ అరేబియాలోని సాటా రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ ఆన్లైన్ మీటింగ్ లో పాల్గొని తెలుగు వారు పడుతున్న ఇబ్బందులు సమస్యలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటా సభ్యులు తమకు మద్దతు అందజేసి సమావేశం విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సాటా రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ, కోర్ టీం సభ్యులు శర్వాణి విద్యాధరణి, కోకిల ఓత్లూరి, ప్రీతి చౌహాన్,మహ్మద్ నూరుద్దీన్, సింగు నరేష్ కుమార్,అహ్మద్ అబ్దుల్ కరీం,మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్,మిధున సురేష్, ముది గొండ శంకర్,మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ల, అబ్దుల్ నయీం ఖయ్యూం, అయాజ్, ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), పెంటపాటి శ్రీచరణ్, భారత రాయబార కార్యాలయ అధికారులు అభినందించారు.



## కొమిరిశెట్టి సాయిబాబా ను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :దశ మెట్రో రద్దు చేసినందుకు నిరసనగా రెండో దశ మెట్రో శిలా ఫలకం వద్ద భారీగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అందుకు గాను సాయిబాబాని అరెస్ట్ చేసిన పోలీసులు,అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలించడం తరలించారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నో ఆశలతో ఐటీ కారిడర్ నుండి మా ప్రాంతం ద్వారా శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు సౌకర్యాన్ని కల్పించారు దీని ద్వారా అనేక ప్రాంతాలకు మా ప్రాంతానికి మెట్రో ద్వారా ప్రయాణం సులభంగా మారుతుంది అని ఆశ పడ్డాము. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జి సిటీ నుండి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నీయోపోలీస్ వరకు మాత్రమే ప్రతిపాదించడం విడ్డురం.అదే ఎయిర్పోర్ట్ కు సౌకర్యం కల్పించాలని నిరసన తెలియజేస్తూన్నాము. మళ్ళీ వచ్చేది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్ లోనే మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేలా చేస్తాం. అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద విద్యార్థికి చేయూతనిచ్చిన టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ రామ్‌రెడ్డి



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : చండూర్ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన కురుపాటి పరుశారం విద్యార్థి చండూర్ పట్టణంలోని మరియనికేతన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతు ప్రతి రోజు గుండ్రపల్లి నుండి చండూర్ పాఠశాలకు లిఫ్ట్ ద్వారా వెళ్తూ ఇబ్బందులు పడుతూ సోషల్ మీడియాలో టి .ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి(టామ్ రెడ్డి)చేస్తున్న సేవలను గురించి సోషల్ మీడియాలో చూసి పరుశారం ఫోన్ చేసి అన్న నా కుటుంబ ఆర్థిక పరిస్థితి బాలేనందునా పాఠశాలకు వెళ్లడానికి ఒక సైకిల్ కావాలని కోరిన వెంటనే స్పందించి ఆ విద్యార్థికి నేడు సైకిల్ అందజేసిన టి .ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి



## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్

వార్త మిర్రర్ నల్గొండ జిల్లా ప్రతినిధి

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

## మిర్యాలగూడ వాడవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలు

### గౌరమ్మకు వీడుకోలు పలికిన మహిళలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 29:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం, మండలంలో వాడవాడలో సద్దుల బతుకమ్మ మహిళలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సాధారణంగా ప్రతి ఏటా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదాణంలో భారీ ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించే వారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడం, వర్ష సూచనలుండటంతో మైదానంలో నిర్వహించలేదు. పట్టణంలోని 48 వార్డుల్లోని ప్రతి బజారులో మహిళలు బతుకమ్మ ఆడారు. ఉదయం నుండే మహిళలు పూలు సేకరించి చిన్నపాటి నుండి భారీ బతుకమ్మలను పెర్చారు. భారీ బతుకమ్మలతో వార్డుల ప్రధాన కూడళ్లకు చేరుకొనిబతుకమ్మ రికార్డెడ్ పాటలపై, కొంతమంది పాడుతూ చప్పట్లు కొడుతూ ఆడారు. పట్టణంలోని పలు బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఆడారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో ఒన్, టూ, రూరల్ ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, సోమనర్సయ్య, ప్రసాద్ లు బందోబస్తు నిర్వహించారు.



## శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవా ఆశ్రమ ట్రస్ట్ లో దుర్గామాత పూజలు నిర్వహించిన

### - సంస్థాన్ నారాయణపురం కాంటెస్ట్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- కార్యసిద్ధి ప్రాప్తిరస్తు ఆశీర్వదించిన శంకరనంద స్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవా ఆశ్రమ ట్రస్ట్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గాదేవి శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఉప్పల విజయలక్ష్మి అనంతరం ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామిజి ఉప్పల విజయలక్ష్మి నీ కార్యసిద్ధి ప్రాప్తిరస్తు అని ఆశీర్వదించారు, ఉప్పల విజయలక్ష్మి- లింగ స్వామి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, గునిగంటి రాజు గౌడ్, పెద్దగోని విష్ణు గౌడ్, చిలువేరు అంజయ్య, కడారి శంకర యాదవ్, కొండ రవి, బద్దుల యాదగిరి యాదవ్, బద్దుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం లాలాపేట్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29 .. సద్దుల బతుకమ్మ సంబరాలను లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం శాంతినగర్ తక్షశిల స్కూల్లో మహిళలు,అమ్మాయిలు పెద్ద సంఖ్యలో వచ్చి బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటకు నృత్యం చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం లాలాపేట్ గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్తా, అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివరావు, కోశాధికారి ఎనిశెట్టి భాస్కర్, ఉపాధ్యక్షులు కృష్ణ కాపర్తి ఇంద్రయ్య, ఎం రవి ప్రకాష్, ఈ. వెంకటేశం, గంప నగేష్,బస్టు శ్రీను తో పాటు లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి ఉప్పల లక్ష్మి, కోశాధికారి తొడుపు నూరి స్వాతి తో పాటు పలువురు పాల్గొన్నారు.



## మున్సిపల్ పరిధిలో 12 కోట్ల 08 లక్షల నిధులతో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ సెప్టెంబర్ 29:-( వార్త మిర్రర్) మౌలిక సదుపాయాలు మెరుగు పర్చే కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో సుమారు రూ. 12.08కోట్లతో పనులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభోంచారు. 15వ ఫైనాన్స్, మునిసిపల్ జనరల్ ఫండ్స్ కింద 6 కోట్ల 80లక్షల రూపాయలతో మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డుల్లో నూతన సీసీ డ్రైనేజ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. అదేవిధంగా అమృత్-2.0 కింద రూ.6.28కోట్లతో పందిర్లపల్లి (యాద్గారుపల్లి పెద్ద చెరువు)చెరువు, అప్పలమ్మ(చిన్న చెరువు)చెర్వులను పునరుజ్జివంకై పటిష్ట, పరచడం, శుద్ధి చేపట్టే పనులను కూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో వరదల నివారణకు, గుంతల్లో నీరు నిల్వకుండా పారిశు ద్ధ్యం మెరుగు పరిచేందుకు దోహద పడుతుందని ఆయన అన్నారు. స్వచ్ఛ మిర్యాలగూడకు మార్గం సుగమమవుతుందన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, నాయకులు మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, జి.జానకిరాంరెడ్డి, ఎం.శ్రీనివాస్, మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకన్న, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఏఇ నవీన్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఓయూ లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు రాసిన పుస్తకం ఆవిష్కరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29....ఇస్సా - ఇజ్జత్ - హుకుమత్ (వాటా, ఆత్మగౌరవం, అధికారం) అనే బీసీ రాజ్యాధికార సిద్ధాంతం పైన టి. చిరంజీవులు (రిటైర్డ్ ఐఏఎస్) రాసిన విలువైన గ్రంథాన్ని సోమవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ వేదికగా జరిగినది. ఈ సందర్భంగా బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ, బీసీ సమాజం తమ వాటా, ఆత్మగౌరవం, అధికారం సాధించడానికి ఈ సిద్ధాంత గ్రంథం మార్గదర్శకంగా నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు ఇది ప్రేరణ కలిగించే గ్రంథమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు, అధ్యాపకులు, మేధావులు మరియు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని, బీసీ రాజ్యాధికార సిద్ధాంతం గ్రంథం గురించి మరియు ఈ గ్రంథంలో వివరించిన బీసీలు ఏ విధంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక వెనుక వాడుతనానికి గురవుతున్నారో వివరించారు. సమాజంలో సమానత్వం, న్యాయం సాధించడానికి ఈ గ్రంథం ఎంతో దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమం లో



విద్యార్థి నాయకులు పేర్ల బాలు, నామ సైదులు, వెంబటి సురేష్, గౌతమ్, వెంబటి అభిలాష్, నరేష్, సురేష్, నవీన్, శేఖర్, చందు, మురళీ తదితరులు పాల్గొన్నారు.



## హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీ శ్రీనివాస కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

### బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్న సద్దుల బతుకమ్మ సంబరాలు.!

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక గా నిలిచిన సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు సోమవారం హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీ శ్రీనివాస కాలనీలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.మహిళలు పలు రకాల తీరక్క పూలతో బత్తుకమ్మలను పేర్చి శ్రీనివాస కాలనీ శ్రీ దుర్గా అమ్మవారి ప్రతిష్ట మండపం వద్ద బతుకమ్మలను నిలిపి బతుకమ్మ పాటలను పాడి, ఆటలు ఆడారు. కార్యక్రమంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీ శ్రీనివాస కాలనీ కమిటీ సభ్యులు కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు



## నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ ఎన్నిక..

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29 ....ఓయూ...నాచారం ఓయూ (ఎలక్ట్రానిక్) ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నీ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారులు నరసింహ రాజు (సాక్షి) అధ్యక్షులు గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ప్రధాన కార్యదర్శి కిరణ్, ఉపాధ్యక్షులు విశ్వం గౌడ్, పనింద్ర చారి, కోశాధికారి ఫిరోజ్, కార్యదర్శి జాఫర్ తో పాటు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

## ఆర్.బి.ఐ కాలనీ సమతా నగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29... ఓల్డ్ బోయిన్ పల్లి ఆర్బిఐ కాలనీ సమతా నగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఇందులో భాగంగా మహిళలు చిన్నారులు బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా బతుకమ్మలను తీర్థ శ్రీ, మహతి అమ్మాయిలు తయారుచేసిన బతుకమ్మలు ఆకట్టుకున్నాయి.



## ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

### .. మినిమం టైం స్కేల్ ను వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29 ...ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు "మానవహారం" కార్యక్రమం చేయడం జరిగినది.ఓయూ లో దీర్ఘకాలికంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్న ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు "మినిమం టైంస్కేల్" ను వర్తింపజేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తూ ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో "మానవహారం" కార్యక్రమం ద్వారా మా దీర్ఘకాలిక సమస్యను తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రదానకార్యదర్శి చేర్యాల.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగిణి, ఉపాధ్యక్షులు డాక్టర్.కె. వీరేశం,యారాల.రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ కట్కూరి.శ్రీకాంత్,యూ. చంద్రశేఖర్, మహ్మద్.ముజాహెద్, మహ్మద్.హుస్సేన్ పాషా,సెక్రెటరీలు:యం. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ.మన్నే వెంకట్ ముదిరాజ్ ,మరియు శివకుమార్,రాజ్యలక్ష్మి, రోసిలిన్,రంగన్న,కృష్ణ,గీత,అంబరాని,ప్రభాకర్, వెంకట్ రెడ్డి, దినేష్, శ్రీనివాస్, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా బోరెల్లి సురేష్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29 ..బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ( బిఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షులుగా బోరెల్లి సురేష్ ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రకటించారు., బిఎస్ఎఫ్ 19వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో బోరెల్లి సురేష్ ను బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బోరెల్లి సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో విద్యార్థి సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తున్న తమను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ బలోపేతానికి అదేవిధంగా విద్యార్థి సమస్యల పైన మహనీయుల ఆశయ సాధనకై అవిశ్రాంతంగా పనిచేస్తానని అన్నారు. బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులుగా పనిచేసిన నాకు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులుగా రాష్ట్ర కన్వీనర్ గా మరియు ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశమిచ్చిన విద్యార్థి సంఘానికి, సంఘ వ్యవస్థాపకులు పిడమర్తి రవి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పుడు బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం పట్ల చాలా ఆనందంగా ఉందని మహనీయుల ఆశయాలను ఆలోచనలను ముందుకు తీసుకు వెళ్తానని అన్నారు. త్వరలో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేస్తానని అన్నారు.



## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పజ్జన్న

సికింద్రాబాద్, వార్త మిర్రర్ .... సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సోమవారం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. స్థానిక మహిళలతో కలసి బతుకమ్మ ఆడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. తెలంగాణా సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు గుర్తింపును తెచ్చేందుకు తాము కృషి చేశామని తెలిపారు. నామాల గుండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పాల్గొన్నారు. యువ నేతలతో పాటు కార్పొరేటర్లు, బీ.ఆర్.ఎస్. నాయకులు, స్థానికులు హాజరయ్యారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు...

### బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్న సద్దుల బతుకమ్మ సంబరాలు...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : వార్త మిర్రర్

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక గా నిలిచిన సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు సోమవారం పాపిరెడ్డి నగర్ జగదిరిగుట్ట రోడ్ నెంబర్ 16 %ఎ% బ్లాక్ లో టీమ్ మహాబాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో వేడుకలలో మహిళలు పలు రకాల తీరక్క పూలతో బత్తుకమ్మలను పేర్చి మహాబాల ఆధ్వర్యంలో శ్రీ దుర్గా అమ్మవారి ప్రతిష్ట మండపం వద్ద బతుకమ్మలను నిలిపి బతుకమ్మ పాటలను పాడి, ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో మహాబాల కమిటీ సభ్యులు, కాలనీ కమిటీ సభ్యులు కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాకేష్,శివ, సందీప్, ప్రణవ్,తదితరులు పాల్గొన్నారు.

## : నెల జీతం సరిపోక అప్పు చేస్తున్నారా? ఇలా చేసి చూడండి!

ఎంత సంపాదించినా నెలాఖరికి అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది చాలామందికి. అయితే దీనికి కారణం జీతం సరిపోకపోవడం కాదని, డబ్బుని సరైన విధంగా ఖర్చు చేయకపోవడమేనని అంటున్నారు నిపుణులు. సరైన ఫైనాన్షియల్ ప్లానింగ్ ఉంటే వస్తున్న సంపాదనతోనే అన్ని అవసరాలు తీరేలా చూసుకోవచ్చట. అదెలాగో ఇప్పుడు చూద్దాం.కొద్దిపాటి సంపాదనతో ఇల్లు నెట్టుకొచ్చేవాళ్లను మనం చూస్తూనే ఉంటాం. కానీ ఈతరం యువతకు సరైన ఫైనాన్షియల్ ప్లానింగ్ లేకపోవడం వల్లే డబ్బు విషయంలో ఇబ్బందిపడుతున్నారని ఫైనాన్షియల్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్స్ ప్రకారం రూపాయిని ఎలా ఖర్చు చేయాలంటే..బడ్జెట్ ప్లానింగ్ ఉందా?ఉద్యోగం చేస్తున్నవాళ్లు ప్రతినెలా ఒకే మొత్తాన్ని జీతంగా పొందుతారు. అలాగే ప్రతినెలలో ఒకేరకమైన అవసరాలు ఉంటాయన్న విషయం కూడా మీకు తెలుసు. మరి అలాంటప్పుడు వస్తున్న జీతంలో ఎంత మొత్తాన్ని ఏయే ఖర్చులకు వాడాలి? అన్న ప్లాన్ మీకు ఉందా? లేకపోతే ముందు ఆ బడ్జెట్ ప్లానింగ్ చేసుకోవడం ముఖ్యం.ప్లానింగ్ ఇలా..బడ్జెట్ ప్లానింగ్‌లో కొన్ని మెలకువలు పాటించాలి. కొన్నిసార్లు అనుకోని ఖర్చులు రావొచ్చు. కాబట్టి ఎమర్జెన్సీ ఖర్చుల కోసం కొంత మొత్తాన్ని బడ్జెట్లో కేటాయించాలి. అలాగే అవసరాలు,